RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 243
మంగళవారం, ఆగస్టు 18, 2026 , పేజీలు - 4 వెల : 2/-

అకారణంగా ఎదురయ్యే విమర్శ విజయానికి నాంది
- అబ్దుల్ కలాం

## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ
# నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం



**న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. టెర్రరిజం పట్ల భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో దేశ భద్రతా సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే ఐఎస్ఐ మద్దతు గల, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు వెల్లడించారు. షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు చెందిన 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేశామని పేర్కొన్నారు. తద్వారా విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో అమిత్ షా పోస్ట్ పెట్టారు."దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు మోదీ సర్కార్ 200 మందికి పైగా షహజాద్ భట్టి నెట్‌వర్క్ ఆపరేటివ్‌లను అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఐఎస్ఐ మద్దతుగల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసింది. విధ్వంసక దాడులకు షహజాద్ భట్టి నెట్‌వర్క్ వేసిన ప్రణాళికలను భగ్నం చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్‌కు ఉన్న జీరో టాలరెన్స్‌కు ఇదొక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. భారత భద్రతా దళాలు 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో కూడిన ఆపరేషన్లను ప్రారంభించి షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను చిన్నాభిన్నం చేశాయి. ఈ సంస్థ నుంచి ఐఈడీలు, పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, గూఢ చర్యానికి ఉపయోగించే సీసీటీవీ కెమెరాలతో సహా భారీ మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. షహజాద్ భట్టి నెట్‌వర్క్ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాలుపంచుకుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.


# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత
## 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం

**హైదరాబాద్ :** కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్ వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్?నగర్?లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 2027 డిసెంబర్?లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం : ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ.2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్? కింద రూ.2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ.21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్లు అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు. బీఆర్ఎస్




ప్రభుత్వం టిమ్స్? ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్? ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్? ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్?కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచితేనే
# అభివృద్ధి సాధ్యం




**అమరావతి, ఆగస్టు 17:** మెగా డీఎస్సీ నియామకాల అంశంపై ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని విశ్వసించామన్నా రు. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవవనరుల్ని తయారుచేశామని అన్నారు. విద్యారంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించిందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీనీ ఏర్పాటు చేసింది ఎన్టీఆరే అని అన్నారు. తాను సీఎం అయిన తొలినాళ్లలోనూ పాఠశాలలు లేకపో వటంపై తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఇవ్వకుండా 2019-24 మధ్య సంస్కరణలు తెచ్చినట్లు గత పాలకులు డబ్బాలు కొట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు పెడితే, టీడీపీ హయాంలోనే 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామన్నారు. ఇంత వరకూ అవినీతి జరి గిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు.

## కల్యాణ లక్ష్మి విషయంలో
# చర్యలు తీసుకుంటామన్న పొన్నం




**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచేందుకు ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని.. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు, కుట్రల ను అడ్డుకునేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుని చ్చారని తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చింది. కల్యాణలక్ష్మి అంశంలో తప్పు అధికారులదా లేక న్యాయ విభాగానిదా అనే అంశంపై విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని బీఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని తెలిసిందే.

## తెలంగాణ 'సర్' ముసాయిదా
# జాబితా విడుదల




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ము సాయిదా ఓటరు జాబితా విడుదలైంది. ఎన్యు మరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలి పారు. ఎవరి ఓట్లయినా లేకపోయినట్లయితే ఫామ్ 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని చెప్పారు. 92 లక్షల మందికి నోటీసులు ఇస్తా మని సీఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. అన్‌మ్యా ప్డ్ జాబితాలో ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16వ తేదీ తుదిగడువుగా పేర్కొన్నా రు. 73 లక్షల మంది ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) లిస్ట్‌లో ఉన్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు.అంతకు ముందు.. ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధుల తో తెలంగాణ ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐ ఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబం ధించిన నాయకులు హాజరయ్యారు. చేపట్టాల్సిన తదుపరి కార్య చరణపై సుదర్శన్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

## 22ఏ భూముల అప్‌డేట్‌లో పొరపాటు జరిగింది
# సారీ చెప్పిన పొంగులేటి

(**హైదరాబాద్ :** అర్బన్ ల్యాండ్ సీలింగ్) లోని భూములను నిషేధిత జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వం విక్రయించిన కొన్ని ఆస్తులు కూడా ప్రస్తుతం 22(ఖ) జాబితాలోనే చేరాయని తెలిపారు. న్యాయబద్ధంగా ఉన్న భూములకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉంటే ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో అధికారులు పొరపాటు చేశారన్న మంత్రి అధికారుల తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల కమిటీ పరిశీలన తర్వాత 22ఏ నుంచి భూములను తొలగిస్తామన్న పొంగులేటి సీఎస్ 7, 14 భూములను రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. 22ఏ భూములపై మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల నుంచి అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారని 750 మంది అప్లికేషన్ పెట్టారన్న ఆయన 22ఏ భూములపై ఈ నాలుగు జిల్లాల అధికారులతో కలిసి చర్చించామన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. 22ఏలో పెట్టిన భూములు గతంలో యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయని చెప్పారు. నిషేధిత జాబితా భూములకు సంబంధించి హైకోర్టులో 6 వేలకుపైగా కేసులు ఉన్నాయన్న ఆయన హైకోర్టుకు పాత కాపీని ఇచ్చారన్నారు. తాజా జాబితా ఇస్తే కేసులు కొట్టేస్తామని హైకోర్టు తెలిపిందని, యూఎల్‌సీ, జీవోల ద్వారా ఇచ్చిన భూములను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయ లేదన్నారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొ లగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ ఆస్తు లకు నష్టం వాటిల్లకుండా ప్రైవేటు భూములు క్లియర్ చేస్తామన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు.




## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత
# జాబితాలో ఉంది



**హైదరాబాద్ :** జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణనిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్‌సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..
# దేశంలోనే తొలిసారి



**మెదక్, ఆగస్టు 17:** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మనోహరా బాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామి క ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమా నులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమ స్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశా ల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తు న్నామన్నారు.స్థానిక పరిశ్రమల కు కూడా ఉద్యో గులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నా రు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని. వారిలో బీ2 లెవల్ వచ్చింద న్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# చేగుంటలో ఘనంగా నాగులపంచమి - సంతాన నాగదేవతకు ప్రత్యేక పూజలు






**చేగుంట ఆగస్టు 17 మెడికల్ టుడే న్యూస్**

చేగుంట పట్టణంలో సోమవారం నాగులపంచమి సందర్భంగా సంతాన నాగదేవతకు ప్రత్యేక పూజలు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని నాగదేవతకు పాలు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కులుచెల్లించుకున్నారు.గుడి యాజమాన్య సభ్యులు మాట్లాడుతూ ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఇక్కడ ముడుపు కడితే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకమని తెలిపారు. అందుకే ఈ నాగదేవతను "సంతాన నాగదేవత" అని కూడా పిలుస్తారని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి నాగదేవతను పూజించి ఇంట్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, మ్యాకలా రవికుమార్, మ్యాకలా జయ రాములు, మ్యాకలా చక్రపాణి, మ్యాకలా నాగ రాజు, వారి కుటుంబ సభ్యులు, గ్రామ ఆడపడుచులు పాల్గొన్నారు.

# భక్తిభావంతో పటాన్ చెరు--తిరుపతి పాదయాత్ర ప్రారంభం.. ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చెరు ఆగస్టు 17:( మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పటాన్ చెరు పట్టణానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే పటాన్చెరు--తిరుపతి పాదయాత్ర సోమవారం ఉదయం స్థానిక మహంకాళి దేవాలయం వద్ద ఘనంగా ప్రారంభమైంది. ఈ యాత్రను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత 22 సంవత్సరాలుగా నిరంతరం భక్తిశ్రద్ధలతో తిరుపతికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక విశ్వాసంతో చేపడుతున్న ఈ పాదయాత్ర విజయవంతంగా సాగాలని, యాత్రికులందరికీ శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు మెండుగా లభించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం, కిష్టారెడ్డిపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాణిక్యం ఆధ్వర్యంలో మరో బృందంగా చేపట్టిన తిరుపతి పాదయాత్రను కూడా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ యాత్రలో పాల్గొన్న యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా తిరుపతికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్,పృథ్వీరాజ్ మాణిక్ యాదవ్, జగదీష్, శ్రీకాంత్, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఘనంగా నాగుల పంచమి పూజలు: ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**అమీన్ పూర్, ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీ సమ్మక్క సారక్క దేవాలయ ప్రాంగణంలో నాగుల పంచమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నీలం బిక్షపతి సారథ్యంలో భక్తుల కోసం చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లు వేడుకలను మరింత సులభతరం చేశాయి.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నీలం బిక్షపతి మాట్లాడుతూ, "గత 25 సంవత్సరాలుగా ఇక్కడ స్వయంభువుగా వెలసిన నాగదేవత పుట్ట వద్ద ప్రతి ఏటా నాగుల పంచమి పూజా కార్యక్రమాలను మేము ఘనంగా నిర్వహిస్తున్నాము. ఇది మాకు ఒక పవిత్రమైన బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.చైర్మన్ నీలం బిక్షపతి ఆధ్వర్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమీన్పూర్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఆలయ కమిటీ తరపున



ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాము. భక్తులందరూ ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా మా కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు" అని వెల్లడించారు.నీలం బిక్షపతి గారి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు.




పుట్టలో పాలు పోసి, పసుపు, కుంకుమలతో నాగదేవతను పూజించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల నామస్మరణతో, పండుగ వాతావరణంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ చౌరి గారి నాగభూషణం జన్మదిన వేడుకలు



**కొల్చారం, ఆగస్టు 17 ( మెదక్ టుడే న్యూస్):**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ రెస్టారెంట్ వద్ద సీనియర్ జర్నలిస్ట్ చౌరి నాగభూషణం జన్మదిన వేడుకలను జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాగభూషణానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. నాగభూషణం తమకు కేవలం సహచర జర్నలిస్ట్ మాత్రమే కాకుండా అన్నలాంటి ఆత్మీయుడని అన్నారు. జర్నలిస్టులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్ చేయగానే స్పందించి, సమస్య పరిష్కారం కోసం ముందుండే వ్యక్తి నాగభూషణం అని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యలు, అవసరాల విషయంలో ఎక్కడికైనా తమతో కలిసి ముందడుగు వేసే నాగభూషణం లాంటి వ్యక్తి తమ మధ్య ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా జర్నలిస్టులకు అండగా నిలిచి, అందరినీ ఆప్యాయంగా చూసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, చింతల రమేష్, వడ్డే రాజు, భూపాల్, ఎండుగుల నవీన్, యాదగిరి, ఏసురత్నం, భాస్కర్, వంశీ, జోగయ్య, లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో అభివృద్ధి నిధుల జోరు.. సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు





**రామచంద్రపురం, ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల్ పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం తెల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి. ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో తెల్లాపూర్ ప్రాంతంలో విద్యారంగానికి పెద్దపీట వేశారు. తెల్లాపూర్ డివిజన్ కార్యాలయం పక్కన ఉన్న ఎకరం స్థలంలో ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనందించే ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి రూ.48 కోట్లు కేటాయించడం చరిత్రాత్మకం" అని కొనియాడారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా ఇంద్రానగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.28 కోట్లు, తెల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.26 కోట్లు, డబుల్ బెడ్‌రూమ్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించడం పట్ల సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడి, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి దీటుగా మెరుగైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని వారు స్పష్టం చేశారు.మరోవైపు, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా తన ఇష్టానుసారంగా వచ్చి ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఒక్క ప్రభుత్వ అధికారి కూడా లేకుండానే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి వెళ్లడంపై వారు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను నిబంధనల ప్రకారం, సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని వారు హెచ్చరించారు. తెల్లాపూర్ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేయడం పట్ల స్థానిక ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, తెల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, అరుణ్ గౌడ్, రాజేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి తూర్పు శ్రీనివాస్, వడ్డే శీను, బుల్లి రవి, రాజు, పాండు,మధు, వజిత్, రోహిణి,నరేందర్ రెడ్డి, అరుణ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాల నూతన భవనం ప్రారంభం

**- రాష్ట్రం మొత్తం మీద ఒకటే ఒకటి రోబోటిక్ సాంక్షన్ అయ్యింది అది మన చేగుంటకే ఎంపీ రఘునందన్ రావు**



**చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలిక జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యార్థినులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రం మొత్తం మీద ఒకటే ఒకటి రోబోటిక్ ల్యాబ్ సాంక్షన్ అయ్యింది అది మన చేగుంటకే, ఏదైనా భవిష్యత్తును నిర్ణయించేది నాలుగు గోడల మధ్యనే నిర్ణయిస్తుంది మీరు ఒక గోల్ పెట్టుకోవాలి.చిన్నతనంలోనే గోల్ పెట్టుకొని దానికి అనుగుణంగా మీరు చదువుకోవాలి.గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలు నాణ్యమైన విద్య అందుకునేందుకే కేజీబీవీ లను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపల్ శ్రీవాణి,మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సింలు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, చేగుంట తాసిల్దార్ బాల్ లక్ష్మి , చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి, నార్సింగ్ తాసిల్దార్ శౌకత్ అలీ, డీఈవో రాజు, ఎంఈఓ నీరజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం

**చిట్యాల,ఆగస్టు 17 (**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 – 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వస్వం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి



దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూదన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమలయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్యదర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారాయణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

# గుట్ట కమాన్ వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన

**- నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలి: అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి**

**అమీన్ పూర్, ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
బీరంగూడ డివిజన్ పరిధిలోని గుట్ట కమాన్ వద్ద చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను సోమవారం అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు.గతంలో స్థానికులు తమ ప్రాంతంలోని డ్రైనేజీ సమస్యను శశిధర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెంటనే అధికారులతో చర్చించి, సమస్య శాశ్వత పరిష్కారానికి డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ పనుల ద్వారా సుమారు 90 మీటర్ల మేర 2 అడుగుల డ్రైనేజీ పైప్‌లైన్‌తో పాటు, మరో 100 మీటర్ల మేర 1 అడుగు పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శశిధర్ రెడ్డి కోరారు. తమ దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుని పనులు ప్రారంభించినందుకు స్థానికులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.




# ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీజేపీ నిరసన.. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం

**రామచంద్రపురం, ఆగస్టు 17 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రభుత్వ పనులకు సంబంధించి స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా శంకుస్థాపనలు చేస్తే ఊరుకునేది లేదని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ప్రోటోకాల్ పాటించకుండా శంకుస్థాపన చేశారంటూ వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పటాన్‌చెరు జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా వచ్చే ఏ అభివృద్ధి పనులకైనా స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులను, అధికారులను సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలోనే స్థానిక మెదక్ ఎంపీ రఘునందన్ రావును ఈ కార్యక్రమానికి ఎందుకు పిలవలేదని, అలాగే ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సైతం ఏ కారణంగా విస్మరించారంటూ వారు అధికారులను నిలదీశారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్సీలకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘించి అధికారిక కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఖచ్చితంగా వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ప్రభుత్వ స్థలాన్ని అధికారులు శుభ్రం చేయిస్తున్నారని, సరిగ్గా అదే స్థలంలో అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండానే ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం ఏమిటని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి తీరుపై కూడా బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిబంధనలు, ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ప్రవీణ్, కోటీ రవి, రవి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా హార్వెస్టర్లు అందజేత



**చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్**
చేగుంట పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ఏఐఎఫ్ – పథకం కింద హార్వెస్టర్ రుణాలు మంజూరు చేశారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గుర్రాల ప్రశాంత్,బెదరం నరేష్ లకు సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా హార్వెస్టర్లను అందజేశారు.వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు ఆదాయం పెంచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేగుంట తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ జి. వినయ్ కుమార్, ప్రాంతీయ మేనేజర్ రాజయ్య, ఫీల్డ్ అధికారి స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధుల కేటాయింపు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


**- అంజనాద్రి నగర్‌లో రూ.20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన**
**- మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే జి.ఎం.ఆర్**

**పటాన్ చెరు ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
నూతనంగా ఏర్పడుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ నర్రేగూడెం అంజనాద్రి నగర్ కాలనీలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యుజిడి) పనులకు సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు అత్యవసరమైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కాలనీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ, ఆయా ప్రాంతాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన స్పష్టం



చేశారు. ఈ యుజిడి పనులు పూర్తయితే కాలనీ వాసులకు మురుగునీటి సమస్య నుంచి శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. కేటాయించిన అభివృద్ధి పనులను ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బోయిని బాల్ రాజ్ , ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఇంజనీర్ వెంకటరమణ, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్రావణ సోమవారం వేళ భక్తిశ్రద్ధలతో బీరంగూడ శ్రీ మల్లికార్జున స్వామి దర్శనం జిల్లా అధ్యక్షురాలు కాట సుధా



**అమీన్ పూర్, ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
మొదటి శ్రావణ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం చైర్మన్ పైసా సుధాకర్ యాదవ్, పటాన్‌చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈ. సమ్మయ్య, మరియు ఆలయ కమిటీ డైరెక్టర్లు చంద్రశేఖర్, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజల సమస్యలకు పరిష్కారం చేగుంటలో ప్రజావాణికి ఐదు దరఖాస్తులు

**- ప్రతి సోమవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి**

**చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఐదు దరఖాస్తులు అందాయి.
వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు,గృహనిర్మాణ శాఖకు ఒకటి, సమాచార సాంకేతిక శాఖకు ఒకటి, పోలీస్ శాఖకు ఒకటి దరఖాస్తులు ఉన్నాయి. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు ప్రజావాణి వెబ్‌సైట్ ద్వారా పంపడం జరిగింది.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరమేపరిష్కరించాలని కోరారు. ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి ఒకటి గంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తారని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి వేదికపై తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. చిన్నారెడ్డి, తహసీల్దార్ బి. బాలలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి టి. నీరజ, మండల పంచాయతీ అధికారి ఎ. ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి ఎం. హరిప్రసాద్, గృహనిర్మాణ శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎండి. రియాజుద్దీన్, మిషన్ భగీరథ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. దివ్యశ్రీ, రహదారులు భవనాల శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ విజయసారథి, సాగునీటి శాఖ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ సిద్ధార్థ కుమార్, సమగ్ర శిశు అభివృద్ధి పథకం సూపర్‌వైజర్ శ్యామల, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.





దుర్గాప్రసాద్, ఉపాధి హామీ పథకం సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ అభినవ్ నాయక్, అటవీ శాఖ అధికారులు కిరణ్ కుమార్, రాణి, వైద్య శాఖ అధికారి ఎం. సంపతి, పశు సంవర్ధక శాఖ అధికారి బి. కావ్య, సాంఘిక సంక్షేమ అధికారి కె. రమేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎ. శ్రీనివాస్, మద్య నిషేధ శాఖ ఇన్‌స్పెక్టర్ పి. రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ అవగాహనలో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

**- 'సురక్షా కా తిరంగా' కార్యక్రమంలో ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున చేతుల మీదుగా పురస్కారం**



**పటాన్ చెరు, ఆగస్టు 17:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆన్ లైన్ సైబర్ నేరాలను నిరోధించేలా నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ వీడియో, రీల్ పోటీలో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు అగ్రస్థానం సాధించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) తన స్పార్క్ (అవగాహన, బాధ్యతాయుతమైన సైబర్ స్పేస్ కోసం విద్యార్థి కార్యక్రమం)లో భాగంగా 'సురక్షా కా తిరంగా: అప్రమత్తంగా ఉండండి, క్షుణ్ణంగా తెలుసుకోండి, సైబర్ సురక్షితంగా ఉండండి' పేరిట బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఈ పోటీలను నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున, తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ సి.వి. ఆనంద్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, హైదరాబాదులో పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ సహా పలువురు ప్రముఖులు, సీనియర్ పోలీసు అధికారులు హాజరయ్యారు.మోసాల నుంచి స్వేచ్ఛ' అనే ఇతివృత్తంతో స్వాతంత్ర్య దినోత్సవ సైబర్ అవగాహన ప్రచారంలో భాగంగా, విద్యార్థులు, ప్రజలు సురక్షితమైన డిజిటల్ పద్ధతులను అవలంబించేలా, సైబర్ బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించడానికి, ఆన్ లైన్ మోసాలను నివారించడంపై అవగాహన కల్పించడానికి టీజీసీఎస్బీ రాష్ట్ర వ్యాప్తంగా ఒక లఘు వీడియో, రీల్ పోటీని నిర్వహించింది.హైదరాబాదు ప్రాంగణం లోని గీతం స్పార్క్ క్లబ్ ఈ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని, తమ ప్రభావవంతమైన సృజనాత్మక ప్రదర్శనకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. సైబర్ భద్రతను, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తనను ప్రోత్సహించడంలో వారు చేసిన కృషికి గుర్తింపుగా, ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.సైబర్ అవగాహన ప్రచారానికి విద్యార్థులు చేస్తున్న కృషికి మద్దతునిచ్చిన సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాలరెడ్డి సహకారంతో గీతం జట్టు ఈ పోటీలలో పాల్గొంది. సురక్షితమైన, మరింత బాధ్యతాయుతమైన డిజిటల్ వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో చేపట్టిన ఈ పోటీలలో విద్యార్థులు చూపిన సృజనాత్మకత, అవగాహన, చురుకైన భాగస్వామ్యానికి గీతం నాయకత్వం వారిని అభినందించింది. ఈ విజయం, గొప్ప సామాజిక చైతన్యం కల్పించడం కోసం తమ జ్ఞానాన్ని, ప్రతిభను వినియోగించడంలో గీతం విద్యార్థులకున్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ణన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు గీతంకు గర్వకారణమే గాక, సైబర్ అవగాహన, బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం, సామాజిక ప్రాముఖ్యత గల కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యంపై విశ్వవిద్యాలయం నిరంతరం చూపుతున్న ప్రాధాన్యతను ఇది నొక్కి చెబుతుంది.

# జిల్లా ఉత్తమ అధికారి అవార్డు గ్రహీత సిఎంఓ రాజు కి తపస్ ఘన సన్మానం



**చేగుంట ఆగస్టు 17 మెదక్ టుడే న్యూస్** ఆగస్టు 15న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,మెదక్ జిల్లా కలెక్టర్, మెదక్ ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న విద్యాశాఖ చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు ని మెదక్ జిల్లా విద్యాధికారి రాజు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖకు సేవలందించినందుకు గాను , జిల్లా స్థాయిలో గుర్తించి అవార్డు ఇవ్వడం చాలా సంతోషమని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారికి అనుసంధాన కర్తగా ఉండి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర వహించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు,చేగుంట మండల విద్యాధికారి నీరజ, ఏఎస్ఓ నవీన్,తపస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, తపస్ చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఖిల్లాకు పర్యాటక శోభ

**- ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ**



**మెదక్,ఆగస్టు,17,మెదక్ టుడే న్యూస్:**
చారిత్రక మెదక్ ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని గనుల, భూగర్భ, ఉపాధి కార్మిక, పారిశ్రామిక శాఖల ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మెదక్ ఖిల్లాపై భారత తపాలా శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఖిల్లాకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉందని, స్వదేశీ దర్శన్ ప్రాజెక్ట్ కింద ఖిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖ నుంచి నిధులు తీసుకురావడంలో ఎంపీ రఘునందన్‌రావు కృషి చేయాలని సూచించారు.మెదక్‌లోని చారిత్రక,ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాటక రంగంలో జిల్లాకు మరింత గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు.ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడు తూ,మెదక్ ఖిల్లా ప్రాచీన కట్టడంగా గుర్తింపు పొందిందని, స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా ఇలాంటి చారిత్రక కట్టడాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామమన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమా ర్, పోస్టల్ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





**రామచంద్రపురం ఆగస్టు 17: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం పరిధిలోని భారతి నగర్ డివిజన్ పరిధిలో నాగుల పంచమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి రామచంద్ర రెడ్డి నగర్‌లోని నాగుల పుట్టను ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె నాగదేవతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. డివిజన్ ప్రజలందరూ సకల సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో మరియు సిరిసంపదలతో వర్ధిల్లాలని మన సారా ప్రార్థించారు. ప్రకృతిని, పాములను పూజించడం మన సంస్కృతిలో భాగమని, ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నాగుల పంచమి పర్వదిన శుభాకాంక్షలను డివిజన్ ప్రజలకు, భక్తులకు తెలియజేశారు.

# ఐకమత్యానికి ప్రతీకగా కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం

- **సేవా స్ఫూర్తి.. స్నేహబంధం.. ఐకమత్యమే లక్ష్యంగా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**
- **మామిడి తోటలో ఆత్మీయంగా సాగిన కుటుంబాల సమ్మేళనం**
- **ముఖ్యఅతిథిగా జలగం వీరస్వామి**









**(స్పెషల్ కరస్పాండెంట్)కేసముద్రం,ఆగస్టు,17, మెదక్ టుడే న్యూస్:**
కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మామిడి తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కుటుంబాల మధ్య పరస్పర సహకారం, ఆప్యాయత, సేవాభావం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కుటుంబాల్లో ఎవరికి ఏ సమస్య వచ్చినా అందరూ ఒక కుటుంబంలా అండగా నిలవాలని, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా సమాజ సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని పలువురు సూచించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ విద్యావేత్త, మహబూబాబాద్ జిల్లా మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జలగం వీరస్వామి హాజరై సుదీర్ఘమైన, సందేశాత్మక ఉపన్యాసాన్ని అందించారు.ఈ సందర్భంగా జలగం వీరస్వామి మాట్లాడుతూ, ఒక కుటుంబం బలంగా ఉంటే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అనేక కుటుంబాలు ఐక్యంగా ముందుకు సాగితే బలమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. మన మధ్య ఉన్న చిన్నచిన్న భేదాలను పక్కనపెట్టి "సేవ, స్నేహం, ఐకమత్యం" అనే మూడు సూత్రాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
సమాజంలోని పేద, బలహీన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థులను ప్రోత్సహించడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, మహిళలకు గౌరవం మరియు సముచిత స్థానం కల్పించడం, అవసరమైన వారికి ఆపదలో సహాయం చేయడం వంటి కార్యక్రమాలను సంఘం చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. సంఘం కేవలం ఒక సంస్థగా కాకుండా ప్రతి కుటుంబానికి ఆత్మీయ బంధువుగా, ప్రతి సమస్యకు అండగా నిలిచే సేవా వేదికగా ఎదగాలని సూచించారు.

**ఐకమత్యానికి వేదికగా సమ్మేళనం**
ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్, కొమ్ము వెంకన్న, కొమ్ము యాకయ్య, కొమ్ము ఊశయ్య సంజీవ, కొమ్ము నరసయ్య సంజీవ తదితరులు హాజరయ్యారు. వీరితో పాటు కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్ మాట్లాడుతూ, కొమ్ము మరియు అనుబంధ కుటుంబాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కుటుంబాల మధ్య స్నేహం, ఆత్మీయత, పరస్పర సహకారం పెంపొందించడంతో పాటు సమాజంలోని అవసరమైన వారికి అండగా నిలిచే విధంగా సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతన కమిటీ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండాలని సూచించారు. సంఘం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది ఐకమత్యానికి, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.సమ్మేళనంలో కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘానికి నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ప్రసిడెంట్ గా కొమ్ము శ్రవణ్ కుమార్
వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెండెల లక్ష్మణ్
ప్రధాన కార్యదర్శి గా పందుల సారయ్య
ప్రచార కార్యదర్శి గా పెండెల రవికుమార్
కోశాధికారులు గా కొమ్ము ముత్తయ్య సంజీవ, పందుల వేణు మాధవ్ ఎన్నిక కాగా..
కార్యవర్గ సభ్యులుగా..
కడారి నాగయ్య, ఒడ్డూరి వెంకన్న, పందుల శ్రీను, కొమ్ము సునీల్, కొమ్ము రామకృష్ణ, కొమ్ము నిఖిల్, మామిళ్ల ప్రేమ్ కుమార్, కొమ్ము అబ్రహం రవి, పట్ల నవీన్, గుడెల్లి దిలీప్, కొమ్ము నరేష్, కొమ్ము మురళి ఎన్నికయ్యారు.సంఘం నూతన కమిటీకి మార్గనిర్దేశం చేసేందుకు ప్రముఖ విద్యావేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు కొమ్ము డేవిడ్, కొమ్ము నరసయ్య సంజీవ, కొమ్ము సత్యం, కొమ్ము వీరాస్వామి, కొమ్ము ఎల్లయ్య యాకయ్య, పందుల సంజీవ, తెలుగు పండిట్ జలగం వీరస్వామి, గుండెపాక యాకయ్య, బండ ఆశయ్య, కొమ్ము యాకయ్య వెంకన్న, కొమ్ము ఉషయ్య సంజీవ, ఇమ్మడి వీరభద్రం, దాసరి నాగయ్య, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, మెరుగు ఉపేందర్, కొమ్ము క్రిష్టఫర్ తదితరులను ముఖ్య సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటామని తెలిపారు. సంఘం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక సహకారం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

**అందరి అండతో సంఘాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం: అధ్యక్షుడు శ్రవణ్ కుమార్**
నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు కొమ్ము శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, తమపై ఉంచిన బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కుటుంబానికి చేరువగా ఉండేలా పనిచేస్తామని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, యువతకు మార్గనిర్దేశం, మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. అవసరమైన ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు."మనమంతా ఒక్కటిగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చు.. మన ఐకమత్యమే మన బలం.. మన సేవే మన గుర్తింపు" అనే స్ఫూర్తితో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.కొమ్ము మరియు అనుబంధ కుటుంబాల సంక్షేమ సంఘం తొలి ఆత్మీయ సమ్మేళనం కుటుంబాల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ తరాలకు ఐకమత్యం, మానవత్వం, సేవా స్ఫూర్తికి ఆదర్శంగా నిలిచేలా ఘనంగా ముగిసింది.

# దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ నంబర్ వన్

**- మంత్రి వివేక్ వెంకటస్వామి.**




**మెదక్,ఆగస్టు,17,మెదక్ టుడే న్యూస్:**
దేశంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ ప్రతిమా సింగ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు రూ.23 వేల కోట్ల రుణాలు అందించామని, ఈవీ వాహనాలను కూడా అందిస్తున్నామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు.త్వరలో విద్యార్థులకు ఉచిత టిఫిన్ అందించనున్నట్లు చెప్పారు.గత ఏడాది 3 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని,ఈ ఏడాది మరో 2,500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో పెంకుటిళ్లు కనిపించకుండా పేదలకు పక్కా ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నామని, విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు.స్మార్ట్ రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు ఉంటాయని, దేశంలో ఇలాంటి విధానంఎక్కడా అమలు కావడం లేదన్నారు.గతంలో రేషన్ కార్డుల్లో అవకతవకలు జరిగేవని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. మహిళలకు రూ.2,500 ఇస్తామని ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు. చేయలేదని విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి, పేదలకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ట్రైనీ ఆర్డీవో అహ్మద్ మొహమ్మద్, మెదక్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..